**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి శ్రీ భన్వర్‌లాల్ గారిని హైదరాబాద్‌లో కలిసి మెమోరాండంను సమర్పించారు. దాని కాపీని ప్రచురణార్థం పంపుతున్నాను. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**గౌరవనీయులైన ఎన్నికల కమీషనర్ గారికి,** Date:28.11.2016

**ఆంధ్రప్రదేశ్.**

ఆర్యా!

విషయం: శాసన మండలి ఎన్నికలు ఉపాధ్యాయ – పట్టభద్రులు – ప్రకాశం – నెల్లూరు – చిత్తూరు జిల్లాల నియోజకవర్గం – వేలాది మంది పేర్లు పట్టభద్రుల డ్రాఫ్టులిస్టులో చేరకపోవడం గురించి – తక్షణ చర్యకు విజ్ఞప్తి

----

శాసన మండలి ఎన్నికల్లో ఓటర్ల నమోదు గడువు నవంబర్ 5తో ముగిసింది. నవంబర్ 23న డ్రాఫ్టు ఓటర్ల లిస్టు వెలువడింది. మొదటినుంచి ఈసారి ఓటర్లుగా నమోదు కావడం చాలా సంక్లిష్టంగా మారింది. చివరికి డ్రాఫ్టు ఓటర్ల లిస్టులో అనేక వందల మంది పేర్లు రాలేదని మాదృష్టికి వచ్చింది. ఆ విషయాలను మీ దృష్టికి తీసుకువస్తున్నాము పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాము.

1. తిరుపతి అర్బన్‌లో పట్టభద్రులు 13852 మంది ఓటర్లుగా నమోదు కొరకు దరఖాస్తు చేసినటుల్ల డ్రాఫ్ట్ పోలింగ్‌స్టేషన్ల జాబితాలు చూపారు. అయితే డ్రాఫ్టు ఓటర్ల జాబితాలో పట్టభద్రుల ఓటర్లకు సంబంధించి 7835మంది పేర్లు మాత్రమే ఉన్నాయి. 6044 పట్టభద్రుల ఓట్లు లిస్టులో చోటు చేసుకోలేదు. ఇది మొత్తం జిల్లాలో లిస్టుకెక్కడానికి నోచుకొని ఓటర్లలో అధిక శాతం! విచారించగా సర్వరు పనిచేయక ఈ స్థితి వచ్చిందని చెప్పారు.

2. నెల్లూరు జిల్లాలో నమోదు చేసుకొన్న టీచర్లలో 2500 మందికి అనగా 32% మందికి ఓటర్ల లిస్టులోస్థానం దక్కలేదు. నెల్లూరు పట్టణంలోని 15 మున్సిపల్ స్కూళ్ళలోని 219 మంది ప్రభుత్వ టీచర్లు నమోదు చేసుకోగా కేవలం 89 మాత్రమే లిస్టులోకి ఎక్కారు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలో 174 మంది లిస్టులో చేరలేదు. కావలిలో 62 మంది ప్రభుత్వ టీచర్లు కావలిలోనే నివాసాలున్నా నివాస ధృవీకరణ లేదని తిరస్కరించినట్లు తెలిసింది. దాదాపు నెల్లూరు చుట్టుపక్కల మండలాలన్నిటిలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలోనూ సగం మంది కూడా లిస్టుల్లో చేరలేదు!

3. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొన్న వాటిలో ఎక్కువమందికి ఏ ధృవీకరణా, ఏ పరిశీలనా లేకుండా లిస్టుల్లోకి ఎక్కాయి. నేరుగా ఇచ్చిన దరఖాస్తుల్ని తొలగించడం, తప్పులు నమోదు చెయ్యడం, అభ్యంతరాలు చెప్పడం జరుగుతోంది. లిస్టుల్లోకి ఎక్కని వాటిల్లో 90% నేరుగా ఇచ్చినవేగావడం గమనార్హం. నిజానికి నేరుగా ఇచ్చేవారు అన్ని ధృవీకరణలతోనే ఇస్తారు.

4. విచారించగా సర్వర్లు పనిచేయక, తగిన సిబ్బంది లేక ఇలా జరిగిందని తహసిల్దార్లు అనధికారికంగా చెపుతున్నారు. అధికారికంగా వీటన్నింటిని ఏదో ఒక సాకుతో తిరస్కరించే ప్రమాదం కన్పిస్తున్నది!

ఇలాంటి పరిస్థితి, ఇంత మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు లిస్టుల్లో గల్లంతు కావడం ఎన్నడూ జరగలేదు!

ప్రకాశం, చిత్తూరు జిల్లాల్లో కూడా కొన్ని మండలాల్లో ఇదే పరిస్థితి కన్పిస్తోంది.

5. ఇక గ్రాడ్యుయేట్లు నెల్లూరు జిల్లాలో ఏకంగా 16475 మంది లిస్టులో చేరలేదు. ఎవరివి చేరాయో ఎవరివి చేరలేదో తెలుసుకొనేప్పటికి డిసెంబర్ 8 గడువు కూడా ముగిసేలా వుంది! ఎక్కువ భాగం ఇదంతా నెల్లూరు, కావలి, బుచ్చి తదితర పెద్ద మండలాల్లో పట్టణాల్లో జరిగింది! తహసిల్దార్ల ఆఫీసుల్లో గుట్టలు గుట్టలుగా ఫారాలున్న మాట వాస్తవం!

6. ఇదంతా నిర్లక్ష్యంతోనో, అలసత్వంతోనో జరిగిందా రాజకీయ కార్పోరేట్ శక్తుల అదృశ్య ప్రమేయంతో జరిగిందా అనే అనుమానం వస్తోంది. జిల్లా అంతటా ఇదే చర్చ జరుగుతోంది.

**ఓటర్ల లిస్టులో అవకతవకలు జరగకుండా ఉండేందుకు ఈ క్రింది చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము**

1. తహసిల్దార్ల వద్ద వున్న దరఖాస్తులన్నిటిని పరిశీలించి డిసెంబర్ 8వలోపున ఓటర్ల జాబితాలోకి ఎక్కించాలి. వీటి వివరాలు అందుబాటులో వుంచాలి.
2. తిరస్కరించిన ఓటర్ల వివరాలు కారణాలతో సహా ప్రకటించాలి. వారు తిరిగి క్లయిమ్ చేసుకొనే అవకాశం డిసెంబర్ 8తో ముగుస్తున్నందున ఇది వెంటనే జరగాలి.
3. తహసిల్దార్లకు తగు సిబ్బందిని, కంప్యూటర్లకు కేటాయించాలి. ఒక పర్యవేక్షకుణ్ణి నియమించాలి.
4. కార్పోరేట్ శక్తులు ఈ ఎన్నికల్లో పోటీ చేస్తూ కీలకపాత్ర పోషిస్తున్నందున కఠినంగా వ్యవహరించాలి. అప్రమత్తంగా వుండేలా అధికార్లను ఆదేశించాలి.

భవదీయులు

**(వై. వెంకటేశ్వరరావు)**

**రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు**